పశువైద్యం.. అందని దైన్యం

- జీవాలతో వైద్యశాల చుట్టూ రైతుల చక్కర్లు
- అందుబాటులో ఉండని సిబ్బంది, మందులు
- రోగాలతో మూగజీవాలు మృత్యువాత
- కంది పశువైద్య కేంద్రం పరిధిలో దుస్థితి

కంది పశు వైద్య కేంద్రం ఎదుట ధర్నా చేస్తున్న రైతులు, పశు పెంపకందారులు(ఫైల్)

ప్రజావాణిలో వినతిపత్రం ఇస్తున్న రైతులు, జీవాల పెంపకందారులు(ఫైల్)

కంది, ఆగస్టు 11: మూగజీవాలకు సరైన సమయానికి వైద్య సేవలు అందక రైతులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. మారుతున్న వాతావరణ పరిస్థితులతో జీవాలు రోగాల బారిన పడి మృతువాత పడుతున్నాయి. పశు వైద్య సేవల కోసం రైతులు, జీవాల పెంపకందారులు కంది ప్రాథమిక పశు వైద్య కేంద్రం చుట్టూ తిరుగుతున్నా సిబ్బంది అందుబాటులో ఉండడం లేదని ఇటీవల మండల పరిధిలోని కాశీపూర్, ఎర్దనూర్, మామిడిపల్లి, కంది తండా, ఎర్దనూర్ తండా రైతులు, పశువుల పెంపకందారులు పశువైద్య కేంద్రం ఎదుట నిరసనకు దిగారు. పాడి, పశువులకు చికిత్సలు అందక, కావాల్సిన మందులు అందుబాటులో లేక నానా అవస్థలు పడుతున్నారు. జీవాలను పరిశీలించి, రోగాలను బట్టి మందులు ఇవ్వాల్సి ఉంటుంది. వైద్య సిబ్బంది అందుబాటులో ఉండకపోవడంతో అక్కడకు వచ్చిన రైతులు వైద్యురాలికి ఫోన్ చేస్తే అక్కడున్న వాచ్‌మెన్ మందులు ఇస్తాడని చెబుతున్నారని ఆరోపిస్తున్నారు. వీఆర్‌ఏగా పని చేసి పశువైద్య కేంద్రంలో అంటెండర్‌గా పని చేస్తున్న వ్యక్తికి జీవాలకు ఇచ్చే మందులపై అవగాహన ఉంటుందా, మందులు వికటించి జీవాలు మృత్యువాత పడితే బాధ్యులెవరని రైతులు ప్రశ్నిస్తున్నారు.

ప్రజావాణిలో ఫిర్యాదు

కంది పశువైద్యాధికారి అందుబాటులో ఉండకపోవడంతో కంది తండాకు చెందిన సురేశ్‌నాయక్ ఆధ్వర్యంలో రైతులు ఇటీవల తహసీల్దార్ కార్యాలయంలో నిర్వహించిన ప్రజావాణిలో అధికారులకు ఫిర్యాదు చేశారు. పశు వైద్యాధికారి అందుబాటులో ఉండి జీవాలకు వైద్య సేవలు అందించేలా చర్యలు తీసుకోవాలని కోరారు.

సమయపాలన పాటించని వైద్యాధికారి

కంది ప్రాథమిక పశు వైద్యాధికారి సమయపాలన పాటించడం లేదు. తరుచూ విధులకు సరిగా హాజరు కాకపోవడంతో రైతులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. పొలం పనులు, జీవాలను వదిలిపెట్టి గంటల తరబడి దవాఖాన వద్ద పడిగాపులు కాయాల్సిన పరిస్థితి వచ్చిందని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

వైద్యం అందక మూడు గొర్లు చనిపోయాయ్

పశువులకు వైద్యం అందించేందుకు దవాఖాన చుట్టూ తిరుగుతున్నాం. నాకు 300 గొర్లు ఉన్నాయి. ఇందులో కొన్ని జీవాలు రోగాల బారిన పడ్డాయి. మూడు రోజులు కంది పశువైద్య కేంద్రానికి వచ్చి వెళ్లిన. వైద్యులు అందుబాటులో లేక, మందులు లేక మూడు గొర్లు చనిపోయినయ్.. బీఆర్‌ఎస్ ప్రభుత్వంలో జీవాలు ఎక్కడుంటే అక్కడికే వైద్యులు వచ్చి చికిత్స అందించే వారు. ఇప్పటికైనా ప్రభుత్వం మూగ జీవాలకు సమయానికి వైద్యం అందించేలా చొరవ చూపాలి.

- ఇస్లావత్ ప్రభు, రైతు, చేర్యాల్ తండా

మూగ జీవాలను ఇబ్బంది పెట్టొద్దు

మూగ జీవాలకు సరైన వైద్యం అందడం లేదు. గొర్లకు నోటి పూత, పెదవుల నుంచి రక్తం కారి నరక యాతన అనుభవిస్తున్నాయి. నోరు లేని జీవాలను ఇబ్బంది పెట్టడం సరి కాదు. గ్రామాల్లో పర్యటించి పశు వైద్యం అందించాలి. దవాఖానలో అవసరమైన మందులను అందుబాటులో ఉంచాలి.

- రాజు, కంది తండా, కంది మండలం

వీరనారి చాకలి ఐలమ్మ

కొత్తపల్లిలో చాకలి ఐలమ్మ విగ్రహాన్ని ఆవిష్కరించి నివాళులర్పిస్తున్న నాయకులు

గుమ్మడిదల, ఆగస్టు 11: తెలంగాణ సాయుధ రైతు పోరాటానికి స్ఫూర్తి వీరనారి చాకలి ఐలమ్మ అని బీఆర్‌ఎస్ జిల్లా యువ నాయకుడు, మాజీ జడ్పీటీసీ కొలను బాల్‌రెడ్డి అన్నారు. మండలంలోని కొత్తపల్లిలో బీఆర్‌ఎస్ జిల్లా నాయకుడు కొత్తపల్లి ప్రభాకర్‌రెడ్డి, రజక సంఘం అధ్యక్షుడు మామిళ్ల వీరేశం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వీరనారి చాకలి ఐలమ్మ విగ్రహాన్ని ఆదివారం జిల్లా నాయకులు బాల్‌రెడ్డి, ప్రభాకర్‌రెడ్డి సంయుక్తంగా విష్కరించారు. ఈ సందర్భంగా ఆమె విగ్రహానికి భారీ పూలమాల వేసి నివాళులర్పించారు. తెలంగాణ ప్రాంతంలో నిజాం పాలకులకు ఎదురొడ్డి ఉద్యమాన్ని చేపట్టిన వీరనారి చిట్యాల చాకలి ఐలమ్మ అని కొనియాడారు. ప్రజలకు ఎలాంటి ఆపద వచ్చినా ప్రతి ఒక్కరూ ముందుకు వచ్చి ఆమె అడుగు జాడల్లో పయనించాలన్నారు. కార్యక్రమంలో జిల్లా నాయకుడు గోవర్ధన్‌రెడ్డి, బొల్లారం కౌన్సిలర్ బీరప్ప, నాయకులు దేవేందర్‌రెడ్డి, వాసుదేవరెడ్డి, కాలకంటి రవీందర్‌రెడ్డి, బుచ్చగారి చంద్రారెడ్డి, సూర్యనారాయణ, జైపాల్‌రెడ్డి, నరేశ్, మాదారం గణేశ్ తదితరులు పాల్గొన్నారు.

తులసీరామ్ రాథోడ్‌కు గౌరవ డాక్టరేట్

పాండిచ్చేరిలో గౌరవ డాక్టరేట్ అందుకుంటున్న తులసీరామ్ రాథోడ్

కోహీర్, ఆగస్టు 11: జహీరాబాద్ మండలంలోని మల్చెల్మ తండాకు చెందిన ఉపాధ్యాయుడు, సామాజిక సేవకుడు తులసీ రామ్ రాథోడ్‌కు గౌరవ డాక్టరేట్ లభించింది. పాండిచ్చేరిలోని పీస్ యూనివర్సిటీలో శనివారం రాత్రి ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ప్రదానం చేశారు. తండాల్లో జాగో బంజారా అనే నినాదంతో గిరిజనులను చైతన్యపరిచారు. 30 యేండ్లుగా సెలవు రోజుల్లో తండాలకు వెళ్లి విద్య, ఆరోగ్యం, పరిశుభ్రత, మూఢ నమ్మకాల నిర్మూలన, బాల కార్మిక వ్యవస్థ నిర్మూలన, తదితర కార్యక్రమాలతో గిరిజనులకు అవగాహన కల్పించారు. తెలంగాణ బేస్ సంఘంతో కలిసి తండాల్లో గిరిజనుల జీవన విధానంలో మార్పు కోసం కృషి చేసినందుకు ఆయనకు పీస్ కౌన్సిల్ చైర్మన్ సురేశ్‌బాబు, కన్నడ సినీ దర్శకుడు అశ్వత్థామ, ప్రొఫెసర్ల చేతుల మీదుగా అవార్డు అందుకున్నారు. గౌరవ డాక్టరేట్ లభించినందుకు ఆయనను టీబేస్ రాష్ట్ర అధ్యక్షుడు పీపీ రాథోడ్, జిల్లా అధ్యక్షుడు మంజ్యానాయక్, జిల్లా ప్రధాన కార్యదర్శి అర్జున్ చవ్వాణ్, డివిజన్ అధ్యక్షుడు తుకారామ్ చవ్వాణ్, హన్మంతు పవార్, హీరు రాథోడ్, డాక్టర్ సునీల్‌కుమార్, శ్రీనివాస్‌బానోత్, మారుతిరాథోడ్, హీరాలాల్ చవ్వాణ్, చంద్రురాథోడ్, రమేశ్ బానోత్, దేవీసింగ్‌రాథోడ్, జైసింగ్ చవ్వాణ్, శివకుమార్, తదితరులు ఆదివారం అభినందించారు.

కంకోల్ టోల్‌ప్లాజా వద్ద పోలీసులు ఏర్పాటు చేసిన బోర్డు

డ్రగ్స్ అమ్మినా, కొన్నా సమాచామివ్వండి

మునిపల్లి, ఆగస్టు 11: మత్తు పదార్థాలు అమ్మినా, కొన్నా, గంజాయి పండించినా ఇతర డ్రగ్స్ సేవించినా సంగారెడ్డి పోలీస్ 87126 56777 నంబర్‌కు సమాచారం అందించాలని మండల పరిధిలోని కంకోల్ శివారులోని డెక్కన్ టోల్‌ప్లాజా వద్ద సంగారెడ్డి జిల్లా పోలీసులు బోర్డు ఏర్పాటు చేశారు. మాదక ద్రవ్యాలపై సమాచారమందించిన వారికి పారితోషికం ఉంటుందని బోర్డులో ఉండడంతో ముంబయి జాతీయ రహదారిపై వెళ్లే వారు ఫొటోలు తీసుకుంటున్నారు.

ఎస్జీటీలకు ఓటు హక్కు కల్పించాలి

సంగారెడ్డి కలెక్టరేట్, ఆగస్టు 11: ఎమ్మెల్సీ ఎన్నికల్లో ఎస్జీటీలకు ఓటు హక్కు కల్పించాలని టీపీటీఎఫ్ జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు నాగారం శ్రీనివాస్, అనుముల రాంచందర్ డిమాండ్ చేశారు. ఆదివారం సంగారెడ్డిలో ఏర్పాటు చేసిన సమావేశంలో వారు మాట్లాడుతూ పీఎస్‌హెచ్‌ఎం పోస్టులను మంజూరు చేసి డీఈడీతోపాటు బీఈడీ అర్హత కలిగిన ఎస్జీటీ ఉపాధ్యాయులకు కూడా పదోన్నతులు కల్పించాలని కోరారు. ఆర్థిక శాఖ వద్ద పెండింగ్‌లో ఉన్న ఐదు డీఏలను వెంటనే విడుదల చేయాలన్నారు. భాషా పండితులు, పీఈటీ పోస్టులను అప్‌గ్రేడ్ చేసి పదోన్నతులు కల్పించాలని, మోడల్ స్కూల్ ఉపాధ్యాయుల బదిలీలు పూర్తి చేయాలన్నారు. కేజీబీవీ, యూఆర్‌ఎస్ ఉపాధ్యాయులు, సిబ్బందికి కనీస మూలవేతనం చెల్లించాలని, మహిళా ఉపాధ్యాయుల మాదిరిగా 27 సెలవులు మంజూరు చేయాలలని కోరారు. సర్వ శిక్ష అభియాన్‌లో పనిచేస్తున్న కాంట్రాక్ట్ ఉద్యోగులను రెగ్యులర్ చేసి అందరికీ మినిమం టైం స్కేలు వర్తింపజేయాలని డిమాండ్ చేశారు. ఎయిడెడ్ పాఠశాలలను స్వాధీనం చేసుకోవాలని, 010 ద్వారా వేతనాలు ఇవ్వాలని, 317 జీవో ద్వారా మ్యూచ్‌వల్ బదిలీ చేయబడిన ఉపాధ్యాయులకు బదిలీలు చేపట్టాలన్నారు. 317 జీవోలో స్థానికత కోల్పోయిన ఉపాధ్యాయులకు, పెండింగ్‌లో ఉన్న 13 జిల్లాల స్పౌజ్ కేటగిరీ ఉపాధ్యాయులకు తక్షణమే న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. తమ సమస్యలకు స్పందించి ప్రభుత్వం వెంటనే ఆయా సమస్యలను పరిష్కరించాలని కోరారు.

నేడు డప్పూర్‌లో ఎమ్మెల్యే సమావేశం

న్యాల్‌కల్, ఆగస్టు 11: మండలంలోని డప్పూర్ గ్రామంలో రైతులతో సోమవారం జహీరాబాద్ ఎమ్మెల్యే కొనింటి మాణిక్‌రావు సమావేశం కానున్నట్టు బీఆర్‌ఎస్ మండల అధ్యక్షుడు రవీందర్ తెలిపారు. ఉదయం 8 గంటలకు గ్రామంలో ప్రభుత్వం ఏర్పాటు చేయనున్న ఫార్మా సిటీపై రైతులతో చర్చించనున్నారు. మండలంలోని వడ్డి, డప్పూర్, మల్గి గ్రామాల శివారులోని వాతావరణం, భూగర్భజాలాలతో పాటు సారవంతమైన భూములు ఫార్మా సిటీ ఏర్పాటుతో కలుషితమై రైతులకు తీరాని నష్టం జరుగుతుందన్నారు. ఈ విషయమై ఆయా గ్రామాలకు చెందిన రైతులతో చర్చించేందుకు ఎమ్మెల్యే, డీసీఎంఎస్ చైర్మన్ శివకుమార్ తదితరులు రైతులతో సమావేశమవుతున్నారని పేర్కొన్నారు. ఈ సమావేశానికి ఆయా గ్రామాలకు చెందిన నాయకులు, రైతులు అధిక సంఖ్యలో హాజరుకావాలని కోరారు.

108లో మహిళ ప్రసవం

చౌటకూర్, ఆగస్టు 11: అంబులెన్స్‌లో ఓ మహిళ ప్రసవించిన ఘటన మండలంలోని పోసానిపల్లి గ్రామంలో చోటుచేసుకుంది. మండలంలోని పోసానిపల్లి గ్రామానికి చెందిన గర్భిణి కొనింటి సుహాసినికి ఆదివారం పురిటి నొప్పులు రావడంతో 108 అంబులెన్స్‌లో సంగారెడ్డి దవాఖానకు తరలిస్తుండగా మార్గమధ్యలో మగబిడ్డకు జన్మనిచ్చింది. తల్లీబిడ్డా క్షేమంగా ఉన్నారని, వారిని సంగారెడ్డి దవాఖానకు తరలించినట్లు పైలెట్ దేవాగౌడ్, ఈఎంటీ దేవేందర్ తెలిపారు.

దివ్యాంగుల రక్తదాన శిబిరం

శిబిరంలో రక్తదానం చేస్తున్న దాతలు

పటాన్‌చెరు, ఆగస్టు 11: ఇస్నాపూర్‌లో దివ్యాంగుల ఆధ్వర్యంలో రక్తదాన శిబిరం ఏర్పాటు చేశారు. ఆదివారం పటాన్‌చెరు మండలం ఇస్నాపూర్ జడ్పీహెచ్ పాఠశాల ఆవరణలో కండర క్షీణత వ్యాధి బాధితుల సంఘం, యువ చైతన్య దివ్యాంగుల సంఘం ఆధ్వర్యంలో తలసేమియా బాధితుల సహాయార్థం రక్తదాన శిబిరం నిర్వహించారు. ఈ శిబిరాన్ని ఇస్నాపూర్ మాజీ సర్పంచ్‌లు గడ్డం శ్రీశైలం, బాలమణి శ్రీశైలం, మాజీ ఉప సర్పంచ్ శోభాకృష్ణారెడ్డి ప్రారంభించారు. దివ్యాంగులు రక్తదాన శిబిరాన్ని ఏర్పాటు చేసి తలసేమియా వ్యాధిగ్రస్త బాలలకు ప్రాణదానం చేస్తున్నారని గడ్డం శ్రీశైలం అన్నారు. కండర క్షీణత వ్యాధి బాధితుల సంఘం రాష్ట్ర కార్యదర్శి మడపతి రవికుమార్ మాట్లాడుతూ ఏడాదికి రెండుసార్లు రక్తదాన శిబిరం నిర్వహిస్తున్నామని తెలిపారు. మొత్తం 33 యూనిట్ల రక్తం సేకరించి రాజేంద్రనగర్ తలసేమియా అండ్ సికిల్ సెల్ సొసైటీ బ్లడ్‌బ్యాంక్‌కు అందజేశారు. కార్యక్రమంలో రవికుమార్, హనుమంతు, సునీల్‌రెడ్డి, మెట్టు శ్రీధర్, కంచిగారి మహేశ్ కుమార్, కంజర్ల జ్యోతి, కంచిగారి శ్రీనివాస్, బాపు వెంకన్న, ఊళ్ల శేఖర్, వెంకోబా, అన్వర్ సాబ్ తదితరులు పాల్గొన్నారు.

చిన్నబోయిన సింగూరు

జిల్లాకే తలమానికంగా నిలిచిన సింగూరు జలాశయం నీళ్లు లేక చిన్నబోతున్నది. గతంలో నిండుకుండను తలపించిన ప్రాజెక్ట్ నేడు వెలవెలబోతున్నది. గేట్లు ఎత్తితే పర్యాటకులు హైదరాబాద్, తదితర ప్రాంతాల నుంచి వచ్చి తిలకించేవారు.. నేడు ఆ జల సవ్వడులు లేక బోసిపోతున్నది. గతేడాది జలాశయంలో నీరు పుష్కలంగా ఉండడంతో కరెంట్ ఉత్పత్తి కోసం నిత్యం మూడు వేల క్యూసెక్కుల నీటిని విడుదల చేశారు. ప్రస్తుతం ఆ పరిస్థితులు కానరావడం లేదు. వర్షాలు సరిగా లేక, పై నుంచి వరద కూడా రావడం లేదు. వానకాలం ప్రారంభమైన రెండు నెలల్లో టీఎంసీ నీరు మాత్రమే వచ్చి చేరింది. డ్యాంలో నీరు లేకపోవడంతో పరీవాహక రైతులు ఆందోళన చెందుతున్నారు.

- నమస్తే తెలంగాణ ఫొటోగ్రాఫర్, సంగారెడ్డి, ఆగస్టు 11

నేటి ధర్నాను విజయవంతం చేయాలి

మాట్లాడుతున్న మహిపాల్

కోహీర్, ఆగస్టు 11: జహీరాబాద్ ప్రజల సమస్యలు పరిష్కరించడంలో విఫలమైనందుకు ఆర్డీవో కార్యాలయం ఎదుట సోమవారం ధర్నా నిర్వహిస్తామని సీపీఎం ఏరియా కమిటీ సభ్యుడు మహిపాల్ వెల్లడించారు. ఆదివారం జహీరాబాద్ పట్టణంలోని శ్రామిక్ భవనంలో కార్యకర్తలతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పట్టణంలోని పలు వార్డుల్లో సీపీఎం ఆధ్వర్యంలో బస్తీ బాట నిర్వహించామని చెప్పారు. తాగు నీరు, మురుగు కాల్వలు, సీసీ రోడ్లు, డబుల్ బెడ్రూం ఇండ్లు, పింఛన్ల గురించి అధికారులకు ధర్నా ద్వారా మరోసారి అడుగుతామన్నారు. వారు సమస్యలను పరిష్కరించకుంటే ఉద్యమం మరింత తీవ్రతరం చేస్తామని హెచ్చరించారు. సమావేశంలో సలీముద్దీన్, తిరుపతి, నరేశ్, బక్కన్న, శాంతమ్మ, రాజు ఉన్నారు.

బైక్ అదుపు తప్పి వ్యక్తి మృతి

చౌటకూర్, ఆగస్టు 11: బైక్ అదుపుతప్పి ఓ వ్యక్తి మృతి చెందిన ఘటన చౌటకూర్‌లో చోటుచేసుకుంది. పుల్కల్ ఎస్‌ఐ పాటిల్ క్రాంతికుమార్ తెలిపిన వివరాల ప్రకారం.. అల్లాదుర్గం మండలం గొల్లకుంట్ల తండాకు చెందిన డేగవత్ శంకర్‌నాయక్(52) సంగారెడ్డిలో లేబర్ పని చేసుకుంటూ జీవనం సాగిస్తున్నాడు. ఆదివారం పని నిమిత్తం సంగారెడ్డికి వెళ్లి పని ముగించుకొని తిరిగి స్వగ్రామమైన గొల్లకుంట తండాకు వస్తున్న క్రమంలో చౌటకూర్ శివారుకు రాగానే బైక్ అదుపు తప్పింది. దీంతో శంకర్ తలకు తీవ్ర గాయాలు కావడంతో సమీపంలో ఉన్న హైవే సిబ్బంది ఆయనను సంగారెడ్డి దవాఖానకు తరలించారు. పరిస్థితి విషమించడంతో హైదరాబాద్‌లోని ఉస్మానియా దవాఖానకు తరలిస్తుండగా మార్గమధ్యలో మృతి చెందినట్లు ఎస్‌ఐ పాటిల్ క్రాంతికుమార్ తెలిపారు. మృతుడి కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు.

విద్యపై ప్రభుత్వం ప్రత్యేక దృష్టి



ల్యాబ్‌ను పరిశీలిస్తున్న ఎమ్మెల్యే సంజీవరెడ్డి

నారాయణఖేడ్, ఆగస్టు 11: ప్రభుత్వ పాఠశాలల్లో చదివే విద్యార్థులకు మెరుగైన విద్యనందించేందుకు రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యే క దృష్టి సారించిందని నారాయణఖేడ్ ఎమ్మె ల్యే పట్లోళ్ల సంజీవరెడ్డి అన్నారు. ఆదివారం నారాయణఖేడ్ పట్టణంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాల, బాలికల ఉన్నత పాఠశాల, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలకు హైదరాబాద్‌కు చెందిన బెస్ట్ చైల్డ్ సంస్థతో కలిసి కంప్యూటర్లను అందజేశారు. కార్యక్రమంలో సంస్థ నిర్వాహకులు, ఉపాధ్యాయులు, తది తరులు పాల్గొన్నారు.

బీఆర్‌ఎస్‌కు కార్యకర్తలే పునాది

జిన్నారం, ఆగస్టు 11: బీఆర్‌ఎస్‌ను ఒకరిద్దరు నాయకులు వీడినంత మాత్రాన ఎలాంటి నష్టం లేదని, నియోజకవర్గ వ్యాప్తంగా బీఆర్‌ఎస్ బలంగా ఉందని బీఆర్‌ఎస్ మండల నాయకుడు మాచబోయిన శ్రీకాంత్ అన్నారు. ఆదివారం ఆయన మాట్లాడుతూ బీఆర్‌ఎస్‌కు కార్యకర్తలే పునాది అన్నారు. బీఆర్‌ఎస్ పని అయిపోయిందని కొందరు అధికార పార్టీ నాయకులు విమర్శిస్తున్నారని, బీఆర్‌ఎస్‌లో ఉన్నది కరడుగట్టిన తెలంగాణ ఉద్యమకారులన్నారు. వచ్చే స్థానిక ఎన్నికల్లో గెలిచేది బీఆర్‌ఎస్ అభ్యర్థులే అని తేల్చిచెప్పారు.

పేకాటరాయుళ్ల అరెస్ట్

అందోల్, ఆగస్టు 11: పేకాటరాయుళ్లను అరెస్ట్ చేసి పేక ముక్కలతోపాటు రూ.18 వందల నగదు స్వాధీనం చేసుకున్నట్లు జోగిపేట ఎస్సై పాండు తెలిపారు. నమ్మదగిన సమాచారం మేరకు తమ సిబ్బందితో ఆదివారం రాత్రి నేరడిగుంటలో పట్లోళ్ల మల్లప్ప ఇంట్లో తనిఖీ చేయగా ఆరుగురు పేకడుతూ పట్టుబడ్డారని, వారిని అరెస్ట్ చేసి కేసు నమోదు చేసినట్లు తెలిపారు.

బీఆర్‌ఎస్ నాయకుడికి ఎమ్మెల్యే పరామర్శ

బీఆర్‌ఎస్ నాయకుడు మాణెన్నను పరిమర్శిస్తున్న ఎమ్మెల్యే మాణిక్‌రావు

కోహీర్, ఆగస్టు 11: జహీరాబాద్ మండలంలోని హుగ్గెల్లి గ్రామానికి చెందిన బీఆర్‌ఎస్ నాయకుడు మాణెన్నను ఆదివారం ఎమ్మెల్యే కొనింటి మాణిక్‌రావు పరామర్శించారు. అనారోగ్యంతో ఇటీవల దవాఖానలో చేరి చికిత్స పొందారు. తిరిగి ఇంటికి రావడంతో హుగ్గెల్లిలోని అతడి నివాసానికి వెళ్లి అతడి యోగక్షేమాలను అడిగి తెలుసుకున్నారు. ఎమ్మెల్యే వెంట బీఆర్‌ఎస్ మండల అధ్యక్షుడు తట్టు నారాయణ, మాజీ ఎంపీటీసీ రాములు, భీమ్ రాథోడ్, శంకర్, జలీల్, తదితరులున్నారు.

ఆరు గ్యారెంటీలు అమలు చేయాలి

మాట్లాడుతున్న బీజేపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ప్రేమేందర్‌రెడ్డి

సదాశివపేట, ఆగస్టు 11: కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల సమయంలో హామీ ఇచ్చిన ఆరు గ్యారెంటీలను అమలు చేయాలని, ఎలాంటి షరతులు లేకుండా రైతులందరికీ రుణమాఫీ చేయాలని బీజేపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ప్రేమేందర్‌రెడ్డి డిమాండ్ చేశారు. శనివారం రాత్రి బీజేపీ ఆధ్వర్యంలో మండల పరిధిలోని పొట్టిపల్లిలో రైతు రచ్చబండ కార్యక్రమాన్ని నిర్వహించారు. రైతు భరోసా రాని, రుణమాఫీ కాని రైతుల వివరాలు, సంతకాల సేకరణ చేపట్టారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన హామీల అమలులో పూర్తిగా విఫలమైందన్నారు. కాంగ్రెస్ ఆరు గ్యారెంటీల్లో ఏ ఒక్కటీ సక్రమంగా అమలు కావడంలేదన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో బీజేపీ జిల్లా అధ్యక్షురాలు గోదావరి అంజిరెడ్డి, రాష్ట్ర నాయకులు రాజేశ్వర్‌రావు దేశ్‌పాండే, జిల్లా ప్రధాన కార్యదర్శి ఓడెల మాణిక్‌రావు, కిసాన్ మోర్చా అధ్యక్షుడు రాజేందర్‌రెడ్డి, రాష్ట్ర నాయకుడు జగన్, పార్లమెంట్ కన్వీనర్ కోవూరి సంగమేశ్వర్, అసెంబ్లీ కన్వీనర్ విష్ణువర్ధన్ రెడ్డి, మండల అధ్యక్షుడు సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.

బీజేపీలో చేరికలు

జిన్నారం, ఆగస్టు 11: సోలక్‌పల్లి గ్రామానికి చెందిన పలువురు కాంగ్రెస్ నాయకులు ఎంపీ రఘునందన్‌రావు, బీజేపీ జిల్లా అధ్యక్షురాలు గోదావరి అంజిరెడ్డి సమక్షంలో బీజేపీలో చేరారు. బీజేపీ జిన్నారం మండల అధ్యక్షుడు జగన్‌రెడ్డి ఆధ్వర్యంలో సీహెచ్ ప్రవీణ్‌తోపాటు పలువురు కాంగ్రెస్ నాయకులు బీజేపీలో చేరారు. కార్యక్రమంలో బీజేపీ నాయకులు అశోక్, ప్రవీణ్, మహేశ్, శేఖర్‌పాల్గొన్నారు.

స్వాతంత్ర సమరయోధులకు నివాళి

హర్ ఘర్ తిరంగ్ కార్యక్రమంలో భాగంగా మండల కేంద్రం జిన్నారంలో బీజేపీ నాయకులు స్వాతంత్ర సమరయోదులు, దేశ నాయకుల విగ్రహాలను శుభ్రం చేసి పూలాభిషేకం చేశారు. బీజేపీ జిల్లా అధ్యక్షురాలు గోదావరి అంజిరెడ్డి పిలుపుమేరకు సుభాష్ చంద్రబోస్, అంబేద్కర్ విగ్రహాలను శుభ్రం చేసినట్లు బీజేపీ మండల అధ్యక్షుడు జగన్‌రెడ్డి తెలిపారు. కార్యక్రమంలో బీజేపీ జిల్లా ఉపాధ్యక్షుడు ప్రతాప్‌రెడ్డి, నాయకులు రమేశ్, సుధాకర్, లక్ష్మణ్, సీత రాజుయాదవ్, రాములు, వీరేశం తదితరులు పాల్గొన్నారు.

సెల్ఫ్ రిపోర్టింగ్‌కు రేపటితో ఆఖరు

సంగారెడ్డి కలెక్టరేట్, ఆగస్టు 11: డిగ్రీ కళాశాలలో ప్రవేశానికి సంబంధించి దోస్త్ స్పెషల్ ఫేజ్‌లో భాగంగా ఈ నెల 13 మంగళవారం వరకు సెల్ఫ్ రిపోర్టింగ్‌కు గడువు పెంచినట్టు స్థానిక తారా ప్రభుత్వ, జిల్లా ఐడీ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ కేఎస్ఎస్ రత్నప్రసాద్ ఆదివారం ప్రకటనలో తెలిపారు. ఈ నెల 9వ తేదీతో ముగియాల్సిన స్పెషల్ ఫేజ్ అడ్మిషన్లను ఈ నెల 13వ రకు ఉన్నత విద్యాశాఖ అవకాశం కల్పించిందన్నారు. ఇప్పటివరకు కళాశాలలో సీట్ అలాట్‌మెంట్ అయి అడ్మిషన్ పొందని విద్యార్థులు ఆన్‌లైన్ సెల్ఫ్ రిపోర్టింగ్, కళాశాలలో రిపోర్ట్ చేయడానికి కూడా అదే రోజుతో గడువు ముగుస్తుందని పేర్కొన్నారు. ఈ అవకాశాన్ని జిల్లాలోని విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. సందేహాలకు 94410 69020 నంబర్‌లో సంప్రదించాలని సూచించారు.

PUBLIC NOTICE

The public in general is hereby informed that my client Sri. **Ronda Vijaya Bhaskar Reddy S/o Ronda Rami Reddy** is intending to purchase the agriculture land in Sy. No. 33/A/4/1/2 admeasuring 1 Acres 19 guntas situated at Ramathirath Village of Kangti Mandal, Sangareddy District from Sri. Jadav Mohan S/o. Narayana and agriculture land in Sy.No.33/A/4/1/1/1 admeasuring 1 Acres 13 guntas situated at situated at Ramathirath Village of Kangti Mandal, Sangareddy District, Telangana State from Sri. Jadav Hari S/o. Narayana.

Any entity/person is having or claiming any right, title or interest with respect to the said property or having any objection to the same, should submit all their objections and claims in writing along with supportive documentary proofs thereof, to the undersigned within a period of 10 days from the date of this notice, failing which my client will presume that no adverse claim or objections concerning the said property exist or if they exist, they shall stand waived hereinafter, and in such event my client will proceed to complete the transaction of sale. Hence this Public Notice.

Sd/-. **ARVIND KULKARNI**
ADVOCATE,
D.NO.4-8-63/4, Manjeera Nagar,
SANGAREDDY TOWN. Ph: 8639166516.

యాక్సిస్ బ్యాంక్ లిమిటెడ్

వేలం కోసం బహిరంగ ప్రకటన
తాకట్టు బంగారు ఆభరణాల ఆస్తుల ఇ-వేలం కోసం బహిరంగ ప్రకటన

దిగువ ఖాతాలలో తాకట్టుపెట్టిన బంగారు ఆభరణాల బహిరంగ వేలాన్ని దిగువ తెలిపిన బ్రాంచ్ వద్ద యాక్సిస్ బ్యాంక్ నిర్వహించుటకు ప్రతిపాదించిందని నిర్దేశిత రుణగ్రహీతలకు మరియు సాధారణ ప్రజలకు ఇందుమూలంగా తెలియజేయడమైనది.
దిగువ తెలిపిన రుణగ్రహీతలు సెక్యూరిటీ నిమిత్తం బ్యాంక్ పేరున బంగారు ఆభరణాలు (బంగారు రుణ సౌకర్యం) తాకట్టుపై యాక్సిస్ బ్యాంక్ లిమిటెడ్ నుండి రుణ సదుపాయాలను వినియోగించుకున్నారు. వినియోగించుకున్న బంగారు రుణ సౌకర్యం నిమిత్తం తమ బకాయి మొత్తాలను చెల్లించాల్సిందిగా రుణగ్రహీతలు/హామీదార్లను కోరుతూ రుణగ్రహీతలకు/హామీదార్లకు డిమాండ్ నోటీసులు జారీ చేశారు. అయితే రుణగ్రహీతలు/ హామీదార్లు బకాయి రుణ మొత్తాన్ని తిరిగి చెల్లించుటలో విఫలమైనందున తాకట్టు ఇన్‌వోక్ చేయుట బ్యాంక్‌కు తప్పనిసరి అయింది మరియు ఆస్తి షెడ్యూల్‌లో మరింతగా వివరించిన తాకట్టు బంగారు ఆభరణాలను '' ఎక్కడ ఎలా ఉన్నవి అక్కడ అలాగే మరియు అక్కడ ఏమున్నదో అదే మరియు రీకోర్స్ పద్ధతి లేని విధంగా''
తేదీ: **22 ఆగస్టు 2024**న మ. **12.30** గం. నుండి మ. **3.30** గం. మధ్య (ఇ-వేలం సమయం) ఇ-వేలం అమ్మకం నిర్వహించుటకు ప్రతిపాదించబడినది.
రుణగ్రహీతలు & బకాయి మొత్తం వివరాలు:

క్ర.సం.	బ్రాంచ్ పేరు	రుణ A/c నం.	వినియోగదారు పేరు	బకాయి మొత్తం	డిమాండ్ నోటీస్ తేది	స్థూల బరువు	నికర బరువు
1	జహీరాబాద్	xxxxxxxxxxx0099	కొలన్ నారాయణ రెడ్డి	157300	15-మార్చి-24	39.9	38.9
2	సంగారెడ్డి	xxxxxxxxxxx8453	నీరుడి జైభవాని శంకర్	153834	07-జూన్-24	36.5	33.9

ఎటువంటి ముందస్తు నోటీసు లేకుండా ఖాతాను తొలగించుటకు/ వేలం తేదీని మార్చుటకు యాక్సిస్ బ్యాంక్ లిమిటెడ్‌కు అథారిటీ కలదు. వేలం ఆన్‌లైన్‌లో **https://gold.samil.in** (ఆన్‌లైన్ వెండార్ యొక్క వెబ్‌సైట్)లో మ. **12.30** గం. నుండి మ.**3.30** గం. మధ్య (సమయం) నిర్వహించబడును.
సవివరమైన నియమ నిబంధనల కొరకు వెబ్‌సైట్ **https://gold.samil.in** (ఆన్‌లైన్ వెండార్ యొక్క వెబ్‌సైట్)కు లాగిన్ కావలెను.
అధీకృత అధికారి, యాక్సిస్ బ్యాంక్ లిమిటెడ్